www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 4 ఆగస్టు 2025
5
అన్నమయ్య



నేడు యథావిధిగా 'ప్రజాసమస్యల పరిష్కార వేదిక'

ప్రజాశక్తి-రాయచోటి

ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు సోమవారం ఉదయం 10 గంటల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కేంద్రం రాయచోటి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో యథావిధిగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమ స్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

ఆలిండియా మహాసభలను జయప్రదం చేయండి

సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి. నాగేశ్వరరావు

ప్రజాశక్తి- రాయచోటి అర్బన్

డిసెంబర్‌లో విశాఖపట్నంలో ఐదురోజుల పాటు నిర్వహించబోయే సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి. నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ఓ ప్రయివేట్ కల్యాణ మండలంలో సిఐటియు జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. బీజేపీ ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న లేబర్ కోడ్స్‌ను వ్యతిరేకిస్తూ జులై 9న అన్నమయ్య జిల్లాలో సిఐటియు ఆధ్వర్యంలో పాల్గొన్న దాదాపు 5 వేల పై చిలుకు కార్మిక, ఉద్యోగులను ఈ సంద ర్భంగా ఆయన అభినందించారు. కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చే విధంగా బిజెపి కార్మిక చట్టాలలో మార్పులు చేసిందని, ఆ మార్పులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులు పోరాడి సాధించిన, 29 చట్టాలను, నాలుగు లేబర్ కోడ్‌లుగా, పెట్టుబడిదారులకు అనుకూలముగా మార్చడం దుర్మార్గమన్నారు. కేంద్రంలోబిజెపి ప్రభుత్వం, 8 గంటల పనిని 12 గంటలకు పెంచటం, రాష్ట్ర ప్రభుత్వం, 8 గంటలను 10 గంటలకు పెంచడం హేయనీయమన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలని, జీతాలు పెంచాలని కార్మికులు, స్కీం వర్కర్లు కోరుతూ ఉంటే పెంచకపోగా, కార్మికు ల పని గంటలు పెంచడం దారుణం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 15 సంవత్సరాలుగా షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ కార్మికులకు వేతనాలు సవరించలేదని, కార్మిక సంక్షేమ బోర్డుకు చైర్మన్ కమిటీ సభ్యులను నియ మించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరోప్రక్క పని గంటలు 8 గంటలను 10 గంటలకు పెంచటం, మహిళా కార్మికులతో రాత్రి సమ యాల్లో సైతం పని చేయించుకునే విధంగా మార్పు చేయటం, ఓవర్ టైమ్‌ను పెంచటం తగదన్నారు. దీనినిబట్టే ఇది కార్మిక వ్యతిరేక ప్రభుత్వం అనే అర్థం అవుతుందని విమ ర్శించారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు మాట్లాడుతూ మహిళలపై లైంగిక వేధింపులు, హత్యలు, అత్యాచారాలు చోటు



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు

చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితిలలో రాత్రిపూట పనులు చేయిస్తే మహిళలకు రక్షణ ఎలా ఉంటుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల పేరుతో మరోసారి ప్రజనీకాన్ని నిలువు దోపిడీ చేయడానికి ప్రయత్నిస్తుండడం సిగ్గుచేటన్నారు .కార్మిక చట్టాలలో చేసిన మార్పులను ప్రభుత్వాలు ఉపసంహరించుకునేంతవరకు, సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధమవుతుందని హెచ్చరించారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు కార్మిక అను కూల విధానాలు అమలు లోకి తెస్తామని చెప్పి ఇప్పుడు పెట్టుబడిదారులకు అనుకూల విధానాలను అనుసరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం ఎక్కువ కాలం మనజాల లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదరర్శి ఎ. రామాంజులు, జిల్లా ఉపాధ్యక్షులు ఎ. వి రమణ, పి. శ్రీనివాసులు జిల్లా కార్యదర్శి డి. భాగ్యల క్ష్మి, శ్రీలక్ష్మి, వెంకట్రామయ్య ,మెహరాజున్నిసా, రవికుమార్ ఓబుళమ్మ సురేంద్ర ,రెడ్డెప్పలతో పాటు జిల్లా నలు మూలల నుండి పెద్దఎత్తున స్కీమ్, మున్సిపల్, పంచాయ తీ, విద్యుత్, విఎఒలు, 104,108 కార్మికులు పాల్గొన్నారు

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- బిఎస్ఎస్ఎ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు


రాష్ట్ర అధ్యక్షులును కలిసిన ఉద్యోగుల సంఘం నాయకులు

ప్రజాశక్తి - రాయచోటి అర్బన్

సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యా శాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఎ . వి.నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలని, ఇతర సమస్యలు పరిష్కారాన్ని కోరుతూ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో 'ఛలో విజయవాడ' కార్యక్రమానికి నిర్వహిస్తామని ఆయన తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని, తక్షణమే హెచ్ఆర్ పాలసీ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనం అందించే విధంగా మినిమమ్ ఆఫ్ టైం స్కేల్ అమలు చేయాలన్నారు. గత సమ్మె ఒప్పందాలను అమలు చేసి వేతన పెంపు కల్పించాలన్నారు. ఉద్యోగుల విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచాలని పేర్కొన్నారు. ఉద్యోగులకు ఇపిఎఫ్, గ్రాట్యుటీ, మెడికల్ సెలవులు, హెల్త్ కార్డులు వంటి హక్కులు కల్పించాలని కోరారు. అవుట్ సోర్సింగ్ సిబ్బందిని కాంట్రాక్ట్ పద్ధతికి మార్చాలని తెలిపారు. ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా కెజిబివి పాఠశాలల ప్రిన్సిపల్స్‌పై పెరుగుతున్న రాజకీయ ఒత్తిడిలను ప్రభుత్వం నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యా వ్యవస్థను రాజకీయ దుర్వినియోగానికి గురి కాకుండా పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా జెఎసి అధ్యక్షుడు సి. మురళీమోహన్ రాజు, ప్రధాన కార్యదర్శి ఆలీ హుస్సేన్, సిఐటియు జిల్లా అధ్యక్షులు రామాంజులు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, ప్రదీప్, గుప్తా, ఆంజనేయులు రెడ్డి, హరిబాబు, కరుణాకర్ పాల్గొన్నారు.

విద్యార్థి సంఘాలకు అనుమతి లేదని చెప్పడం సరికాదు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పాఠశాలల్లోకి విద్యార్థి సంఘాలకు అనుమతి లేదని చెప్పడం సిగ్గుచేటని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరసింహ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో జ్యోతిరావు పూలే విగ్రహం ఎదుట ఆదివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేప ట్టారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనికి మేనేజ్ మెంట్ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు మినహా, ఎవరిని అనుమతిం చరాదని పాఠశాల విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వులు విద్యార్థుల స్వేచ్ఛను, ప్రజాస్వామిక హక్కులను హరించే విధంగా ఉన్నాయన్నారు. ఆ ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. పాఠశాల విద్యా కమిషనర్ ఇచ్చిన ఉత్త ర్వులు మూలంగా విద్యార్థులు తమ స్వేచ్ఛను కోల్పోతారని, విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలు తెలుసు కునేందుకు వెళ్ళిన వారికి ఈ ఉత్తర్వులు ద్వారా అనుమతులు ఉండబోవని దీని ద్వారా విద్యార్థుల సమస్యలు బయటకి రాకుండా విద్యార్థుల నోరు నొక్కే ప్రయత్నమేనని అర్థమవుతోందన్నారు. ఇటువంటి వైఖరి సరైంది కాదని, విద్యాశాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యార్థి సంఘాలతో సంప్రదింపులు జరిపిన విషయాన్ని గుర్తుచేసారు. ఎటువంటి రాజకీయాలకు తావివ్వొద్దని చెప్తున్న విద్యాశాఖ, పేరెంట్స్ మెగా మీట్ పేరుతో చేసేందేమిటని ప్రశ్నించారు. ఎంఎల్ఎలు, వారి అనుచరులు పాఠశాలల్లోకి వచ్చి సమస్యలు చెప్పిన వారిని బెదిరించిన సంఘటనలు కూడా ఉన్నాయన్నారు. అటువంటి సమయంలో విద్యాశాఖ ఎటువంటి చర్యలు చేపట్టిందో చెప్పాలన్నారు. గతంలో ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలల్లో జరుగుతున్న విద్యా వ్యాపారాలను, అక్కడ జరిగే అరాచకాలను ఎస్ఎఫ్ఐ, ఇతర విద్యార్థి సంఘాలు అడ్డుకొని, ప్రభుత్వం దృష్టికి తెచ్చిన ఘటనలు అనేకం



జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఉన్నాయని గుర్తు చేశారు. ఈ ఉత్తర్వులు ద్వారా ఇక నుంచి ప్రయివేట్, కార్పొరేట్ సంస్థల వ్యాపారం, అన్యాయాలను బయటకు తీసే అవకాశం లేకుండా పోతుందని అన్నారు. ఇది ప్రజాస్వామ్య స్వేచ్ఛను హరించే విధంగా ఉందన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. కావున విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వుల ను వెంటనే రద్దు చేసి, పాఠశాలల్లో ప్రజాస్వామిక వాతావరణం ఉండే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సహాయ కార్యదర్శి అఫ్రిద్, జిల్లా కమిటీ సభ్యులు సమీర్, బన్నీ, అర్జున్, శ్రీధర్ నాయక్, ఎం.జీవన్ నాయక్, శివకుమార్ నాయక్, డి.రాజు, హర్ష, భాను, రాజేష్ నాయక్ పాల్గొన్నారు.

టిడిపి బలోపేతానికి కృషి


లోకేష్ కొనిదెల జన్మదిన వేడుకల్లో శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

టిడిపి బలోపేతానికి లోకేష్ కొనిదెల కృషి స్ఫూర్తిదాయకమని ఆ పార్టీ నాయకులు ప్రశంసించారు. ఆదివారం లోకేష్ కొనిదెల పుట్టినరోజు వేడుకలు ఆర్ అండ్‌బి బంగ్లా, శ్రీదేవి గార్డెన్స్ నందు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ లోకేష్ టిడిపి ఎన్ఆర్ఐ విభాగాన్ని సమర్థవంతంగా ముందుకు నడిపించారని, మంత్రి నారా లోకేష్ బాబు ఎన్నికల ముందు నిర్వహించిన యువగళం పాదయాత్రలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. నిరుపేద విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఆపదలో ఉన్న కార్యకర్తలకు ఆర్థిక సాయం అందించి తనవంతు సహకారం అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో హజ్ కమిటీ సభ్యుడు పఠాన్ ఖాదర్ ఖాన్, మదనపల్లె 1,2 డిపోల గౌరవాధ్యక్షులు నాగూర్‌వలి, రాటకొండ మధుబాబు, పెరవలి నవీన్, రాజేష్ రాటకొండ, వంశీ, నరసింహ పాల్గొన్నారు.

కిడ్నీ బాధితుడికి ఆర్థిక సాయం

కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి లోకేష్ కొనిదెల ఆర్థిక సాయం చేసి ఆదుకున్నారు. వాల్మీకిపురంకు చెందిన అకుల రెడ్డిరామ్‌కు రెండు కిడ్నీలు పాడై పోవడంతో గత కొంతకాలంగా డయాలసిస్ చేయించుకుంటూ బతుకుతున్నాడు. ఇతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మదనపల్లె బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగాల శ్రీనివాసులు కిడ్నీ బాధితుడి విషయాన్ని లోకేష్ కొనిదెల దృష్టికి తెచ్చాడు. స్పందించిన ఆయన చికిత్స ల నిమిత్తం రూ. 15 వేలు ఆర్థిక సాయం చేసి ఆదుకున్నారు.

'ఆదిత్య'లో 5జి నెట్‌వర్కింగ్‌పై వెబినార్

ప్రజాశక్తి-మదనపల్లె

మదనపల్లెకు సమీపంలోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) విభాగం ఆధ్వర్యంలో 5జి నెట్‌వర్కింగ్ విత్ వియంవేర్ అండ్ విండ్ రివర్ పై వెబినార్ నిర్వహించినట్లు డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి డిష్ నెట్‌వర్క్ టెక్నాలజీస్ (బెంగళూరు)కు చెందిన క్లౌడ్ ఇంజనీర్ పి.విష్ణువర్ధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వెబినార్‌ను విభాగాధిపతి డాక్టర్ ఎం.రోషిణి ప్రారంభించారు. 5జి టెక్నాలజీ, నెట్‌వర్క్ స్లైసింగ్, వర్చువలైజేషన్, క్లౌడ్ ఆర్కెస్ట్రేషన్ తదితర అంశాలపై విశ్లేషణాత్మకంగా మేధోమథనం నిర్వహించినట్లు చెప్పారు. వర్చువల్ మాధ్యమంగా జరిగిన ఈ సెషన్‌లో 200 మందికి పైగా ఫైనల్ ఇయర్ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాయుడు, ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి

అర్హులందరికీ గృహాలు మంజూరు చేస్తాం

హౌసింగ్ పీడీ కె.రమేష్‌రెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి



ముఖా ముఖి..

జిల్లాలోని ప్రజలందరికీ అందుబాటులో ఉండి అర్హులందరికీ గృహాలు మంజూరు చేస్తామని గృహ నిర్మాణ శాఖ పీడీ కె .రమేష్ రెడ్డి పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలో గృహ ఎన్ని మంజూరయ్యాయి, ఎన్ని పూర్తయ్యాయి. లబ్ధిదారులకు ఏలా బిల్లులు చెల్లిస్తున్నారు వంటి విషయాలను ప్రజాశక్తికి ఇచ్చిన ముఖాముఖిలో అయన వివరించారు.

అన్నమయ్య జిల్లాలో గృహ నిర్మాణ కార్యాలయాలు వివరాలు తెలపండి?

రాయచోటి జిల్లా కేంద్రంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ కార్యాలయం ఉంది. రాయచోటి, రాజంపేట, మదనపల్లి డివిజన్లలో ఇఇలు ఉన్నారు. మదనపల్లె, తంబళ్లపల్లె నియోజకవర్గంలో డిఇలు ఉన్నారు. ప్రతి మండలానికి ఒకరు 30 మండలాల్లో 30 మంది ఎఇలు ఉన్నారు. జిల్లాలో 22 మంది వర్క్ ఇన్‌స్పెక్టర్లు విధులు నిర్వహిస్తున్నారు.

గృహ నిర్మాణ శాఖ అధికారుల పని వివరాలు తెలపండి?

జిల్లాలో ఎవరికైనా రేషన్, ఆధార్ కార్డు ఉండి అర్హులైన వారికి గృహాలు మంజూరు చేస్తాం. గృహం మంజూరైన తర్వాత పునాదులు, గోడలు, స్లాబ్‌లు వేసే సందర్భంలో ఫీల్డ్‌కు వెళ్లి పరిశీలించి వారికి సకాలంలో సిమెంటు, కడ్డీలు, బిల్లును అందిస్తాం. అలాగే లబ్ధిదారులకు అవగాహన సదస్సులు కూడా నిర్వహిస్తున్నాం.

జిల్లాలో ఎన్ని లే అవుట్లున్నాయి?

జిల్లా వ్యాప్తంగా 492 లే అవుట్లున్నాయి. 76,733 గృహాలు మంజూరు కాగా 40,124, 52.29 శాతం గృహాలు పూర్తయ్యాయి. .ఇందులో ఇప్పటి వరకు మొదలు పెట్టనవి 9,482, మట్టితీసినవి 1983, పునాదులు వేసినవి 18,233, గోడలు నిర్మించినవి 5,785, స్లాబ్‌లు వేసినవి 1126, మొత్తం 25,144 గృహాలు ఆయా దశలలో ఉన్నాయి.

ఒక్క గృహానికి ఎంత మొత్తం చెల్లిస్తున్నారు?

గ్రామీణ, అర్బన్ ప్రాంతాలలో ఒక్క గృహానికి రూ.1.80 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తుంది. స్వయం సహాయక సంఘాల ద్వారా మరో రూ.35 వేలు పావలా వడ్డీకి రుణాలు మంజూరు చేస్తుంది. దీని ప్రకారమైతే రూ. 2.15 లక్షల అవుతుంది. లే అవుట్ కాలనీలో మౌలిక వస్తువులను కూడా ఏర్పాటు చేస్తున్నాం.

బిల్లులు సకాలంలో అందుతున్నాయా?

జిల్లాలో ఇప్పటి వరకు బిల్లులు పెండింగ్‌లేవు. ఎవరికైనా బిల్లులు సకాలంలో అందకపోతే స్థానిక మండల కేంద్రంలో గృహ నిర్మాణ శాఖ అధికారుల, నియోజకవర్గ కేంద్రంలో డిఇలను సంప్రదించాలి. అక్కడ పరిష్కారం కాకపోతే జిల్లా కేంద్రంలో జిల్లా గృహ నిర్మాణా కార్యాలయంలో ఆధార్ కార్డు ద్వారా బిల్లులు ఏ స్థానంలో పెండింగ్ ఉన్నాయో పరిశీలించి వెంటనే చెల్లిస్తాం. లబ్ధిదారులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

బిల్లులు చెల్లించాలంటే డబ్బులు ఇవ్వాల్సిందేనా?

జిల్లాలో ఉన్నటువంటి ఏ లబ్ధిదారులు ఎవరికీ ఒక రూపాయి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదు. ఎవరైనా డబ్బులు అడుగుతున్నారని తమకు ఫిర్యాదు చేస్తే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటాం.

జిల్లాలో సిబ్బంది కొరత ఏమైనా ఉందా?

జిల్లావ్యాప్తంగా గృహ నిర్మాణ శాఖలో జిల్లా కేంద్రంలో ముగ్గురు రెగ్యులర్ డిఇలు ఉండాలి. ముగ్గురు ఇఇలకు గాను ఒకరు ఉన్నారు. ఆరుగురు డిఇలకుగాను ఒకరు ఉన్నారు.

లబ్ధిదారులకు సలహాలు, సూచనలు ఏమైనా ఇవ్వాలనుకుంటున్నారా?

జిల్లాలో ఎవరైనా ఇప్పటివరకు గృహనిర్మాణాలు ప్రారంభించకపోతే వెంటనే నిర్మించుకోవాలి. 2026 మార్చి చివరి నాటికి పూర్తి చేసేందుకు అన్ని చర్యలుతీసుకుంటున్నాం. ఎస్‌సి, బిసిలకు రూ. 50 వేలు, ఎస్‌టిలకు రూ. 75 వేలు అదనంగా ఇస్తున్నాం. పేదవాడి సొంతింటి కలను నెరవేర్చాలనే లక్ష్యంతో పనిచేచే బీసీ లకు రూ. 50 వేలు, ఎస్టి లకు రూ. 75 వేలు ఆ దనంగా ఇస్తున్నాం. పేదవాడికి సొంతింటి కలను నెరవేర్చాలని లక్ష్యంతో పనిచేస్తున్నాం. జిల్లాలో వంద శాతం గృహాలను పూర్తిచేసి రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉండేందుకు కృషి చేస్తున్నాం.

వెలిగల్లు నీటిని సద్వినియోగం చేసుకోవాలి

- కుడి కాలువకు నీటిని విడుదల చేసిన రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-గాలివీడు

వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా వెలిగల్లు నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం వెలిగల్లు ప్రాజెక్టు నుంచి కుడి కాలవకు నీటిని విడుదల చేశారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ నీరు కొర్లకుంట, తలముడిపి, బో రెడ్డి పళ్లెవరుకు చేరుతుందని అన్నారు. అని నీటిని వృథా కాకుండా చూసుకోవాలన్నారు. ప్రాజెక్టులో ప్రస్తుతం 2.681 టిఎంసిల నీరు నిల్వ ఉందన్నారు. దీనిలో తాగునీటి కోసం 0.40 టిఎంసిలు కేటాయించినట్లు తెలిపారు. కుడి కాలువలో భాగంగా ప్రతి రోజూ సగటున 60 క్యూసెక్కుల చొప్పున మూడు నెలలకు 0.681 టిఎంసిల నీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు.


నీటి విడుదల సందర్భంగా పూజ చేస్తున్న మంత్రి

కార్యక్రమం మాజీ సర్పంచ్ బేపారి మొహమ్మద్, రియాజ్, .శ్రీకాంత్‌రెడ్డి మం డల నాయకులు హేమ కుమార్‌రెడ్డి, లక్ష్మయ్య, శ్రీనివాసులురెడ్డి, మల్లోడ్డి, శివారెడ్డి, శేఖర్‌రెడ్డి, డిఇఇ పాల్గొన్నారు.

ఖరారుకానీ టిడిపి అభ్యర్థి అయినా..

- పోటాపోటీగా రెండు గ్రూపుల నాయకులు ప్రచారం

ప్రజాశక్తి - ఒంటిమిట్ట

ఇప్పటి వరకు ఒంటిమిట్ట టిడిపి జడ్‌పిటిసి అభ్యర్థి ఎవరిని అధిష్టానం ఖరారు చేయలేదు. అయితే టిడిపిలో రెండు గ్రూపులుగా నాయకుల ప్రచారం ముమ్మరంగా చేస్తున్నారు. ఆదివారం ఉదయం రాజంపేట టిడిపి ఇన్‌ఛార్జి చమర్తి జగన్మోహన్ రాజు ఒంటిమిట్టలో ఇంటింట ప్రచారం చేశారు. ఇదే సమయంలో టిడిపి సీనియర్ నాయకుడు రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య, సీనియర్. టిడిపి నాయకులు మామిళ్ళ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో టిడిపి తరపున నామినేషన్ దాఖలు చేసిన బొడ్డే వెంకటరమణ నాయుడు ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆయన అనుచర గ్రూపు ఆదివారం మంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిశారు. ఒంటిమిట్ట వైసిపి తరపున ఇర్గం రెడ్డి


ఒంటిమిట్టలో ప్రచారం చేస్తున్న ఇరు గ్రూపులకు చెందిన నాయకులు

సుబ్బారెడ్డి పోటీ చేస్తూ ఉండడంతో రెడ్డికి రెడ్డి అనే కాన్సెప్ట్‌తో జగన్మోహన్ రాజు రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించిన వారిని పోటీలో నిలబెట్టాలని ఆలోచన చేస్తున్నారు. అందువల్లనే శనివారం సాయంత్రం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు యువ నాయకులు ముద్దు కృష్ణ రెడ్డి, కుమారి శివారెడ్డి 'జగన్మోహన్ రాజు నాయకత్వం వర్ధిల్లాలి,, అంటూ నారా లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి' అంటూ వీడియో రిలీజ్ చేశారు. ఒంటిమిట్ట జడ్‌పిటిసిని కైవసం చేసుకుని నారా లోకేష్‌కు గిఫ్ట్‌గా ఇస్తామని హల్‌చల్‌చేశారు. వీరిద్దరు కూడా టిడిపి తరుపున నామినేషన్ వేశారు. ఇది ఇలా ఉంటే రాజంపేట టిడిపి అధికార ప్రతినిధి మేడ విజయశేఖర్‌రెడ్డిడ, టిడిపి సీనియర్ నాయకులు కొమర వెంకట నరసయ్య ఆధ్వర్యంలో బొడ్డే వెంకట రమణ నాయుడును బలపరుస్తున్నారు వీరందరూ కూడా అధిష్టానం ఎవరికీ పార్టీ బి ఫారమ్ ఇచ్చినా కలిసికట్టుగా విజయం పార్టీకి చేకూర్చుతామని ప్రకటన మాత్రం ఇస్తున్నారు టిడిపి అధిష్టానం ఎవరిని అభ్యర్థిగా గుర్తిస్తుందో వేచి చూడాలి

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు ప్రాధాన్యత ఇవ్వాలి



నియామక పత్రాలు అందుకుంటున్న బిసి హక్కుల పోరాట సమితి నాయకులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు ప్రాధాన్యత ఇవ్వాలని, దాంతోపాటు బిసిలకు జనాభా దామాషా ప్రకారం ఆయా రాజకీయ పార్టీలు సర్పంచ్, ఎంపిటిసి, జడ్‌పిటిసి టికెట్లను కేటాయించాలని బిసి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బోడం రాజశేఖర్ కోరారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి హక్కుల సాధనకు తాము ఎన్నో ఏళ్లుగా పోరాటాలు సాగిస్తున్నామని అన్నారు. తమ పోరాట ఫలితంగా బిసి సామాజిక వర్గాలకు చెందిన వారందరూ ఏకతాటిపై వచ్చి తమ సత్తాను చాటు తున్నారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం బిసిల సత్తా చాటి రాజ్యా ధికారం దిశగా అడుగులు వేయాలని ఆకాంక్షించారు. ఇందుకోసం కమిటీ నియమిస్తున్నట్లు తెలిపారు. బిసిలకు ఎలాంటి సమస్యలు వచ్చినా, ఏ ఇబ్బందులు తలెత్తినా తమ సంస్థ ముందుండి పోరాడుతుందని హామీనిచ్చారు. అనంతరం బిసి కమిటీలను నియమిస్తూ నియామక పత్రాలు అందించారు.

ల్యాబ్ రిపోర్ట్ ఆధారంగా చర్యలు తీసుకుంటాం

ప్రజాశక్తి-వేంపల్లె

ఇడుపులపాయి ట్రిపుల్‌ఐటి మెస్‌లో ఉన్న ఆహార, ముడి సరుకులను ల్యాబ్‌కు పంపామని, ఆ రిపోర్ట్ ప్రకారం బాధ్యులపై కఠిన చర్యలు తీసు కొంటామని ఫుడ్ సేఫ్టీ జిల్లా అధికారి హరిత పేర్కొన్నారు. ఇడుపులపాయి ట్రిపుల్‌ఐటిలో పురుగుల అన్నం పెట్టుతున్నారని విద్యార్థులు నిరసన చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆదివారం ఆమె పరిశీలించారు. మెస్ పరిసర ప్రాంతాలను తనిఖీ చేశారు. తయారు చేసిన భోజనాన్ని, కూరలను పరిశీలించారు. మెస్‌లో ఉన్న ముడి సరుకులను పరిశీలించి సీజ్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ల్యాబ్ రిపోర్టును కలెక్టర్, ఆర్జీయూకేటీ యాజమాన్యానికి పంపిస్తామన్నారు. కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.


కంటి ఆపరేషన్ చేయించుకున్న వృద్ధులతో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

20 మంది కంటి రోగులకు ఆపరేషన్లు

ప్రజాశక్తి-రాయచోటి

పట్టణ పరిధిలోని చెన్నముక్కపల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 20 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా పరిధిలోని రాజంపేట, రైల్వేకోడూరు, పీలేరు నియోజక వర్గంలోని కెవిపల్లె, ఎర్రవారిపాలెం, కలకడ, కలికిరి, గుర్రంకొండ, పెద్దమండెంలతో పాటు కదిరి, ఎన్.పీ.కుంట, చక్రాయపేట ప్రాంతాల నుంచి వచ్చిన 45 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అందులో అర్హులైన 20 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించినట్లు చెప్పారు. గతంలో ఆపరేషన్ చేయించుకున్న 30 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు, మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ వైవిఆర్ స్వరూప గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్‌బాషా, చెన్నముక్కపల్లె మాజీ సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, కంటి వైద్యులు సురేష్‌బాబు, భార్గవి, ఆప్తమాలిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్ రెడ్డి, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

జాయింట్ సెక్రటరీగా వెంకటరమణ

ప్రజాశక్తి-రామపురం


శ్రీకాంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న వెంకటరమణ

వైసిపి రాష్ట్ర ప్రచార విభాగం జాయింట్ సెక్రట రీగా మండలానికి చెందిన బత్తల వెంకటరమణను నియ మించినట్లు తెలిపారు. మండల కేంద్రంలో ప్రథమ చికిత్సలాయం వైద్యులుగా పనిచేస్తూ మండల ప్రజానీకం మన్ననలు పొందుతూ క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో వైసిపి ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి తన సేవలను గుర్తించి పార్టీకి సిఫారసు చేయడంతో పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనను రాష్ట్ర ప్రచార విభాగం జాయింట్ సెక్రటరీగా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో పదవి రావడానికి కృషి చేసిన పార్టీ నాయకులు హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి సుగవాసి బాలసుబ్రమణ్యం, స్థానిక నాయకులు అయోధ్యపురం నాగభూషణ్‌రెడ్డి, యువనాయకుడు పవన్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



పతకాలు సాధించిన విద్యార్థులతో విజ్‌డమ్ విద్యాసంస్థల చైర్మన్ ప్రదీప్, ఉపాధ్యాయులు

తేక్వాండోలో సత్తాచాటిన విజ్‌డమ్ విద్యార్థులు

ప్రజాశక్తి- రైల్వేకోడూరు

విజయవాడలో గత నెల పదవ రాష్ట్రస్థాయి తేక్వాండో ఛాంపియన్ పోటీల్లో విజ్‌డమ్ సిబిఎస్ఇ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారని విజ్‌డమ్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ టి.ప్రదీప్, అకడమిక్ డైరెక్టర్ టి.మదన్ మోహన్ తెలిపారు. పదవ తరగతి విద్యార్థి నిఖిల్ బంగారు పతకం, 9వ తరగతి విద్యార్థి సౌమ్య కాశ్య పథకం, 8వ తరగతి విద్యార్థి మోక్షిత్ బంగారు పతకం, 7వ తరగతి విద్యార్థి ఆహిల్ బంగారు పతకం, 5వ తరగతి విద్యార్థి శశాంక్, ఏడవ తరగతి విద్యార్థి దీపక్ బంగారు పతకాలు సాధించారని అన్నారు. విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి-రామాపురం

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు120 సీట్లు మిగిలి ఉన్నాయని ప్రిన్సిపల్ రామకృష్ణ తెలిపారు. ఆసక్తిగల ఎస్‌సి, ఎస్‌టి, బిసి కేటగిరి విద్యార్థులు ఆగస్టు 8 లోపు విద్యార్థి ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, సెల్ ఫోన్ నెంబర్ తీసుకొని నేరుగా ప్రిన్సిపల్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన : ఇఒ

ప్రజాశక్తి-నిమ్మనపల్లె


ధ్వజస్తంభ ప్రతిష్టాపన

శ్రీ నేలమల్లేశ్వర స్వామి దేవస్థానం నందు ధ్వజస్తంభం, శిఖర కలశ ప్రతిష్టాపన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించినట్లు ఆలయ ఇఒ మంజుల తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ మండలంలోని తవళం గ్రామం అటవీ ప్రాంతంలోని యోగ భూమిలో ఉన్న స్వయంభవుడు శ్రీ నేలమల్లేశ్వర స్వామి నూతన గర్భగుడి నందు పునః ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు యాగ్నికులు, అర్చకుల వేదమంత్రోచ్ఛారణల మధ్య ధ్వజస్తంభం ప్రతిష్ట, శిఖర కలశ ప్రతిష్ట వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో భక్తులు స్థానిక ప్రజలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.స్వామివారిని విశ్రాంత హైకోర్టు జడ్జి, మహదాయి వాటర్ డిస్ట్రిబ్యూట్ ట్రిబ్యునల్ మెంబర్ పి.ఎస్.నారాయణ కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్ర మంలో పాల్గొన్నారు. గుత్తా హరికృష్ణ కుటుంబ సమేతంగా భక్తాదులందరికీ భోజన వసతి కల్పించారు. సోమవారం తెల్లవారుజామున శ్రీ కామేశ్వరి అమ్మవారు, శ్రీ మహాగణపతి పునః ప్రతిష్ట, ఉదయం 11 గంటలకు శ్రీ కామేశ్వరీ సమేత నేలమల్లేశ్వర స్వామి వారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించ బడుతుం దన్నారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని కృపాకటాక్షాలు పొందాలని ఆలయ ఇఒమంజుల తెలిపారు.

పుస్తక నిక్షిప్త కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - చాపాడు : గ్రామాల్లో గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో అందుబాటులో ఉన్న పుస్తక నిక్షిప్త కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి జె.శివశంకర్‌రెడ్డి సూచించారు. మండల పరిధిలోని లక్ష్మీపేట గ్రామంలో ఆదివారం పుస్తక నిక్షిప్త కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జె.శివశంకర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలో నక్కల దిన్నె, గుంత చియ్యపాడు, లక్ష్మీపేట గ్రామాల్లో పుస్తకాలను, వార్తా పత్రికలను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ప్రజలు వీటిని సద్వి నియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పుస్తక నిక్షిప్త కేంద్రం పర్యవేక్షకురాలు హరిత దేవి, ప్రజలు పాల్గొన్నారు.

ఆక్రమణదారుల ఆగడాలను అరికట్టలేరా..!

- పట్టణంలో మళ్లీ తెరపైకి ఆక్రమణలు
- పట్టని మున్సిపల్ అధికారులు


ఆక్రమణకు గురైన మురుగు కాలువపై వేసిన బండలు

ప్రజాశక్తి- బి.కొత్తకోట

ఆక్రమణదారుల ఆగడాలను అరికట్టలేరా అని బి.కొత్తకోట నగర పంచాయతీ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పట్టణంలో అక్రమాలపై ఉక్కుపాదం మోపుతామని హడావిడి చేసిన మున్సిపల్ అధికారులు మళ్ళీ పట్టణంలో అక్రమాలు చేస్తున్నా కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. ఎవరికి లబ్ధి చేకూర్చేందుకు అక్రమాలను తొలగించారని,అక్రమ కట్టడాలని గుర్తించి తొలగించినా వారు మరల యథావిధిగా కాలువలపై అక్రమంగా నిర్మాణాలు చేపడుతూ రోడ్డువైపుకు వచ్చేలా రేకులు వేసుకుంటున్నా అధికారులు అటువైపు చూడకపోవడంతో చర్చించుకుంటున్నారు. ఆక్రమాలు తొలగింపు పేరుతో హడావిడి చేశారే తప్ప ఒరిగిందేమీ లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మురుగునీటి కాలువలు తొలగించారు కానీ, కాలువలు నిర్మించడం మరిచారని,అందుకు బడ్జెట్ లేదనే కారణాలు చెప్పడం తప్ప, తొలగించిన ఆక్రమణలపై కాలువలు నిర్మించకపోవడంతో దోమల బెడదై,దుర్వాసన వెదజల్లుతోందని ప్రజలు వాపోతున్నారు.ఆక్రమణలు తొలగించిన అధికారులు మరల ఆక్రమణలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవడంలో విఫలమయినట్లు ప్రజలు పేర్కొంటున్నారు. కాలువ లను దుర్వాసన వచ్చే విధంగా వదిలేయడంతో సొంతంగా తామే కాలువలు నిర్మించుకుంటామని, ఖర్చు ఎవరు భరిస్తారని దుకాణ యజమానులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఆక్రమణలు పూర్తిస్థాయి తొలగించి దుకాణదారులకు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నిరుద్యోగ యువతకు సహకారం


హేమంత్‌కుమార్‌ను సన్మానిస్తున్న వాసవీక్లబ్ సభ్యులు

ప్రజాశక్తి- రైల్వేకోడూరు

నిరుద్యోగ యువత ఉద్యోగాలు పొందేందుకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని వాసవీక్లబ్ డిస్ట్రిక్ట్ పిఆర్ఒ పెంద్యాల విజయ్‌కుమార్ పేర్కొన్నారు. సిద్ధారెడ్డిపల్లి గ్రామానికి చెందిన దిగువపట్ల రామచంద్రయ్య, శంకరమ్మ కుమారుడు హేమంత్‌కుమార్ యాదవ్ శుక్రవారం వెలువడిన కానిస్టేబుల్ ఉద్యోగ ఫలితాలలో జిల్లాలో టాప్ ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా కోడూరు గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి మధు ఆధ్వర్యంలో హేమంత్‌ను ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ 2018లో నిరుద్యో గులకు వాసవిక్లబ్ ద్వారా పుస్తక వితరణ చేశామని అన్నారు. నిరుద్యోగులు కష్టపడి చదివి వారు ప్రభుత్వ ఉద్యోగాలు పొందారని మాకు చాలా గర్వంగా ఉందని చెప్పారు. భవిష్యత్తులోనూ గ్రంథాలయానికి నిరుద్యోగుల కోసం వారికి సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. హేమంత్ కుమార్ మాట్లాడుతూ తన తండ్రి ఎంతో కష్టపడి చదివించారని నేను ఇంకా కష్టపడి చదివి మంచి ఉన్నత స్థానాలకు ఎదుగుతానని నాకు సహాయపడిన వాసవి క్లబ్ మెంబర్స్, గ్రంథాలయ అధికారి మధుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పడిదల దిలీప్ కుమార్, పాలిటెక్నిక్ కాలేజ్ మధు, గాయకుడు చంద్రయ్య, రిటైర్డ్ కానిస్టేబుల్ శంకరయ్య, హేమంత్ తండ్రి రామచంద్ర యాదవ్,హేమంత్,చంద్ర, రమణ, మహేష్ కుమార్ పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి స్థలం మంజూరు చేయాలి

ప్రజాశక్తి-కలికిరి


కలికిరి : ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న రిటైర్డ్ ఇయు నాయకులు

విశ్రాంత ఉద్యోగుల భవన నిర్మాణానికి స్థలం మంజూరు చేయాలని కోరుతూ ఆదివారం ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌ని కోరారు. ఆదివారం నగిరిపల్లిలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు వై. దినారాయణరెడ్డి, గౌరవ అధ్యక్షులు వేంపల్లి అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి గత ఐదు సంవత్సరాలుగా రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పలు సామాజిక, ప్రజాహిత కార్యక్ర మాలైన మెడికల్ క్యాంపులు, ఆయుర్వేద క్యాంపులు, పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. మరిన్నీ కార్యక్రమాలు చేయడానికి కార్యాలయ భవనం అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు ద్వారా స్థలం కేటాయించడానికి సహకరిస్తామని తెలిపారు. కార్య క్రమంలో స్టేట్ సెక్రటరీ సురేంద్రరెడ్డి, సభ్యులు నారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, సరోజమ్మ, దేవేంద్ర, లక్ష్మయ్య, వెంకటరమణ, రమణారెడ్డి, రెడ్డిహుస్సేన్ పాల్గొన్నారు.

మదనపల్లెకే తలమానికం జికె నేచర్ వ్యాలీ


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డి, వెంచర్ యజమానులు

ప్రజాశక్తి-మదనపలె

మదనపల్లె-పుంగనూరు జాతీయ రహదారికి ఆనుకొని 45 ఎకరాల విస్తీర్ణంలో రూపుదిద్దుకున్న ఈ నేచర్ వ్యాలీని ఆదివారం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి, వెంచర్ యజమానులు గోపాలరెడ్డి, టి. కృష్ణప్ప నాయుడు కుటుంబీకులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హాజరైన ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఈ నేచర్ వ్యాలీ వెంచర్ మదనపల్లెకే తలమానికమని అన్నారు. సామాన్యులకు సైతం అందరికి అందుబాటులో ఉండే విదంగా అద్భుత సౌకర్యాలు ఏర్పాటు చేశామని అధినేతలు టి. కృష్ణప్ప నాయుడు, గోపాల్ రెడ్డి చెప్పారు. ముఖ్యంగా జాతీయ రహదారి ప్రారంభం నుంచి 50 అడుగుల రోడ్లు రెండు వైపులా

ప్రారంభోత్సవానికి హాజరైన ప్రముఖులు

ఉన్నాయి. వెంచరులోకి ప్రారంభం కాగానే సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసి, ముఖ ద్వారాన్ని ఎంతో అద్భుతంగా నిర్మించినట్లు తెలిపారు. ముఖద్వారం నుంచి ప్లాట్లు ఉన్న ప్రతిచోటకు విశాలమైన సిసి రోడ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి లైటింగ్ కల్పించామన్నారు. వెంచర్ లో ఉన్న మామిడి, కానుగ చెట్లతో పాటు పలు రకాల మొక్కలు, పూలచెట్లు ఉన్నాయని అన్నారు. సుమారు 5 కుంటల స్థలాల్లో ప్లాట్లను అందుబాటులోకి ఉంచినట్లు తెలిపారు. ఈ స్థలంలో రెండు కుంటల్లో మాత్రమే నివాస గృహం. ఫామ్ హౌస్, గెస్ట్ హౌస్ వంటి గృహాలను నిర్మించుకునే విధంగా నిర్ణయించామని అన్నారు. ఇక్కడ స్విమ్మింగ్ పూల్, క్రీడా మైదానం, క్యాంప్ ఫైర్,పిల్లల ఆట స్థలం, లేక్ బోటింగ్, మినీ బార్,క్లబ్,వాటర్ బాడీ, పార్క్ టెంపుల్, ఇంటర్నేషనల్ స్కూల్, కమ్యూనిటీ హాల్, హాస్పిటల్ వంటి సౌకర్యాలను అందు బాటు లోకి తెచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. మరో ఏడాదిలోనే వెంచర్లో అన్ని ప్లాట్లను అమ్మివేసి పలు సౌకర్యాలను కల్పించనున్నట్లు తెలిపారు. అనంతరం వెంచర్ యజమానులు మాట్లాడుతూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడున్న ధరలను పక్కన పెట్టి కొనుగోలుదారునికి ఇబ్బంది లేకుండా రేటును తగ్గించి స్థలాలను విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మదనపల్లి, జిల్లా ప్లాట్స్ కొనుగోలుదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీలేరు ఎమ్మెల్యే కిషోర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్‌రెడ్డి, జనసేన నాయకులు రాందాస్‌చౌదరి, మదనపల్లె మార్కెట్ కమిటీ ఛైర్మన్ జంగాల శివరాం, కనుగొండ, ప్రముఖులు, వ్యాపారవేత్తలు, వినియోగదారులు పాల్గొన్నారు.

మోసం చేయడం బాబు నైజం : వైసిపి

ప్రజాశక్తి - బి.కొత్తకోట


బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమంలో వైసిపి నాయకులు

ప్రజలను నమ్మించి మోసం చేయడం సిఎం చంద్రబాబు నైజమని వైసిపి నాయకులుపేర్కొన్నారు. ఆదివారం మండలంలో వైసిపి శ్రేణులు విస్తృతంగా బాబు ష్యూరిటీ- మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని బీరంగి, గుడిపల్లిలో ఇంటింటి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైసిపి మాట్లాడుతూ ప్రజలను మోసం చేయడంలో సిఎంచంద్రబాబు నాయుడుకు మించిన వారే లేరని, కూటమి మంత్రులు, నాయకులు ఆయనకు వత్తాసు పలకడం విడ్డురంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం చెప్పేది కొండంతా, చేసేది గోరంతా అని విమర్శిం చారు. హామీల అమలులో పూర్తిగా విఫలమైన కూటమి ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడిపల్లి సర్పంచులు గిరిజా రఘునాథ్ రెడ్డి, బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు సాంబశివ, బి.కొత్తకోట పట్టణ వైసిపి అధ్యక్షుడు సి.ఆర్ చిన్నికృష్ణ, వెంకటరమణ, రవీంద్రారెడ్డి, ఎంపిటిసి యాళ్లప్ప, కో-ఆప్షన్ మెంబర్ నాసర్, వైసిపి నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

గండికోటలో పర్యాటకుల సందడి


చైనా పర్యాటకులకు గ్రాండ్ కెన్యాన్ ఆఫ్ ఇండియాను చూపిస్తున్న కానిస్టేబుల్ సురేష్‌బాబు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

గత నెల 14 గండికోటలో విద్యార్థిని హత్య జరిగిన తర్వాత పర్యాటకుల సంఖ్య కొద్దిరోజులు తగ్గింది. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్య టన అనంతరం ఆదివారం కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుంచే కాక చైనా నుంచి గండికోటకు పర్యాటకులు విచ్చేశారు. గండికోట కెన్యాన్ భారత దేశ గ్రాండ్ కెన్యాన్ అని చెప్పుకుంటున్న తరుణంలో ఇలా చైనా దేశానికి చెందిన పోచ్ని క్సింగెన్ తన స్నేహితుడితో కలిసి గండికోట పర్యటక ప్రాంతానికి స్నేహితుల దినోత్సవం సందర్భంగా విచ్చేశారు. ఇక్కడ వారు చాలా సంతోషంగా గడిపారు. గత నెల 25న ఉత్తరప్రదేశ్‌కు చెందిన సౌమ్య తివారి రీల్ కోసం ఒంటరిగా రావడం తెలిసిందే. ఈ తరుణంలో డిఎస్‌పి వెంకటేశ్వర రావు, సిఐ లింగప్ప ఆదేశాల మేరకు అక్కడ పని చేస్తున్న కానిస్టేబుల్ సురేష్ బాబు పర్యాటకులను అప్రమత్తం చేశారు. అంతేకాక అననుకూల సమయంలో పోలీసులకు టోల్ ఫ్రీ 100, 112 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. ఇలానే ప్రతి ఒక్కరూ తమ విధి నిర్వహణలో ఉండాలని పలువురు ఆకాంక్షించారు. చైనా పర్యాటకులు కానిస్టేబుల్ సురేష్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.


బాధితుడికి చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్, వరలక్ష్మి

సిఎం సహాయనిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి- పుల్లంపేట

ఓబులవారిపల్లి మండల పరిధిలోని వై.కోట గ్రామానికి చెందిన మేకల నాగయ్యకి రూ.40,350లు సిఎం సహాయనిధి చెక్కును ఆదివారం ప్రభుత్వ విప్ ఆరవ శ్రీధర్, ముక్కా వరలక్ష్మీ బాధితుల ఇంటి దగ్గరకు వెళ్లి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు తెలుసుకొని ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. సిఎం సహాయనిధి పేదలకు వరం లాంటిందని అన్నారు. ఇది కేవలం ఒక చెక్కు కాదని ఒక కుటుంబానికి భరోసా అని తెలియజేశారు. ఎన్నో జీవితాల్లో వెలుగు నింపడమే సిఎం చంద్రబాబు ముఖ్య ఉద్దేశమని, కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుందని అన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో ముక్కా కుటుంబం ప్రతి కుటుంబంలో వెలుగులు చూడాలని, ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలని ధ్యేయంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్‌డిఎ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్ఎసిలో పాల్గొన్న సోమశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి-కలికిరి


ఎఐసిసి లా డిపార్ట్‌మెంట్ సమావేశంలో సోమశేఖర్‌రెడ్డి

ఎఐసిసి లా డిపార్ట్ మెంట్ న్యూఢిల్లీలో నిర్వహించిన నేషనల్ అడ్వకేట్ కాన్ఫ రెన్స్‌లో పీలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షులు బాలిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జునఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పాల్గొన్న ఈ కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది డాక్టర్ అభిషేక్ మను సింఘ్వి అధ్యక్షత వహించారని అన్నారు. రాజ్యాంగ నైతికత, ప్రజాస్వామ్యం జవాబు దారితనాన్ని కాపాడడానికి కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని, ప్రధాని మోడీ అనుసరిస్తున్న పలు ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు వలన భారత రాజ్యాంగం ప్రమా దంలో పడుతుందని తెలిపారని అన్నారు. వీటిపై న్యాయవాద వింగ్ నా యకులకు అవగాహన కలిగి ఉండి ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ అధిష్టానం నిర్వహించిందని తెలి పారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవ డానికి తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు.

ట్రిపుల్‌ఐటి అధికారులపై ఎమ్మెల్సీ అసహనం

పజాశక్తి - వేంపల్లె

రాష్ట్ర వ్యాప్తంగా ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ, నూజివీడు, ఒంగోలు, శ్రీకాకుళం ట్రిపుల్‌ఐటిల్లో విద్యార్థులకు అక్షయపాత్ర సంస్థ ద్వారా త్వరలో నాణ్యమైన భోజనాన్ని అందించనున్నట్లు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. గత మూడు రోజులుగా ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటిలోని రెండు మెస్‌ల్లో పురుగుల భోజనం పెడుతున్నారని శనివారం రాత్రి విద్యార్థులు నిరసనకు దిగారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ఆదివారం ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్‌ఐటిని సందర్శించారు. డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలన అధికారి డాక్టర్ రవికుమార్‌తోపాటు ఆయా శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్సీ విద్యార్థులకు భోజనం అందించే మెస్‌లను తనిఖీ చేశారు. మెస్‌ల తనిఖీల్లో అవినీతి, అపరిశుభ్రత కనిపించడంతో నిర్వాహకులపై, అధికారులపై ఎమ్మెల్సీ అసహనం వ్యక్తం చేశారు. మెస్‌ల వద్దనే సిబ్బంది యూరిన్ చేయడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. అధికారులు కూడా అప్పుడప్పుడు పరిశీలిస్తుండాలని సూచించారు. మెస్‌ల వద్ద చేతులు శుభ్రం చేసుకునే ప్రాంతం అపరిశుభ్రంగా ఉందని విద్యార్థులు ఎమ్మెల్సీకి ఫిర్యాదు చేశారు. అక్కడికెళితే తిన్నది వాంతికి అవుతోందని తెలిపారు. విద్యాబోధన, సౌకర్యాలపై ఎమ్మెల్సీ విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్సీ విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థుల నిరసన పత్రికలు, ప్రసార సాధనాల్లో రావడంతో విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆదేశాల మేరకు ఆకస్మిక తనిఖీకి వచ్చినట్లు తెలిపారు. కాంట్రాక్టర్లు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నట్లు తన పరిశీలనలో తేలిందన్నారు. రేషన్ బియ్యం పాలిష్ కొట్టించి వాడుతున్నారని తెలిపారు. పాలలో నీళ్లు ఎక్కువగా కలపడం బాధాకరమన్నారు. విద్యార్థులకు ఉచితంగా అన్నం పెడుతున్నట్లు మెస్ నిర్వాహకులు వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఆదేశాలు వచ్చే వరకు అవినీతికి పాల్పడుతున్న మెస్ నిర్వాహకుల బిల్లులను ఆపాలని డైరెక్టర్‌ను ఆదేశించినట్లు తెలిపారు. అధికారుల పర్యవేక్షణలేక కాంట్రాక్టర్ల అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయినట్లు తెలుస్తోందన్నారు. ఈనెల చివరి నుంచి అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా విద్యార్థులతో నాణ్యమైన భోజనం సరఫరా చేసే కార్యక్రమాన్ని అన్ని ట్రిపుల్‌ఐటిల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ వెంట మాజీ దేవస్థాన ఇన్‌ఛార్జి పోతిరెడ్డి శివ, కావలి భానుకిరణ్, ట్రిపుల్‌ఐటి అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

తల్లిదండ్రులపై కుమారుడి దాడి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఆస్తికోసం కన్నకొడుకే తల్లిదండ్రులపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చాడు. అడ్డువచ్చిన తమ్ముడు, అతని భార్య, చెల్లెలిపై దాడి చేసి చితకబాదాడు. ఈ సంఘటన ఆదివారం మదనపల్లె మండలంలో జరిగింది. బాధితుల కథనం మేరకు మదనపల్లె మండలం, కొత్తపల్లి చెందిన ప్రభాకర్, లక్ష్మీదేవి దంపతులకు ముగ్గురు పిల్లలు ఆనంద్, వెంకటరత్నం, గాయత్రి ఉన్నారని అన్నారు. స్థానికంగా 2.5 ఎకరాల వ్యవసాయ పొలం ఉందని తెలిపారు. ఈ పొలంలోకి పెద్ద కుమారుడైన ఆనంద్ తన తల్లిదండ్రులు, తమ్ముడు, చెల్లిని రానివ్వకుండా అడ్డుకుంటూ పలుమార్లు ఘర్షణ పడడం, దాడులకు తెగబడడం చేస్తున్నాడని తెలిపారు. రాజకీయ పలుకుబడితో వేధింపులకు గురి చేస్తున్నాడని అన్నారు. ఆదివారం తల్లిదండ్రులు ప్రభాకర్, లక్ష్మీదేవి, తమ్ముడు వెంకటరత్నం, కవిత దంపతులు, గాయత్రి తమ పొలంలో వ్యవసాయ పనులు చేసుకుంటుండగా గమనించిన ఆనంద్, మంజుల దంపతులు వెళ్లి వారిని అడ్డుకొని దుర్భాషలాడాతూ రాడ్లు, కర్రలతో దాడి చేసి చితకబాదాడని అన్నారు. గాయపడిన బాధితులను స్థానికులు మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తాలూకా పోలీసులు విచారిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండలంలోని హార్సిలీహిల్స్ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమా దంలో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల్లోకి వెళితే ఈడిగపల్లి మలుపు వద్ద అతివేగంతో ద్విచక్ర వాహనదారుడు రావడంతో అదుపు చేయలేక టాటా ఎస్ వాహనాన్ని ఢీకొనడంతో ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. వెంటనే క్షతగా త్రుడిని 108 వాహనంలో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అంది స్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గువ్వలచెరువులో మరో వ్యక్తి..

రామాపురం : మండలంలోని గువ్వలచెరువు దళితవాడ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆగివున్న ఉన్న కారును బైక్ ఢీకొనడంతో బోనం శెట్టి రవీంద్ర అనే వ్యక్తి తీవ్రంగా గాయపడినట్లు పోలీసులు తెలిపారు. కడప నుంచి రాయచోటి వైపు వెళ్తున్న కారు గువ్వల చెరువు దళితవాడ సమీపం లో ఆగి ఉండగా వెనుక వైపు నుంచి మండలంలోని సరస్వతిపల్లెకు చెందిన బోనంశెట్టి రవీంద్ర దిచక్రవాహనంలో కడప నుంచి సరస్వతి పల్లెకు వస్తూ మార్గమధ్యలోని గువ్వల చెరువు దళితవాడ వద్దకు రాగానే ఆగి ఉన్న కారును స్కూటర్ ఢీకొంది. సంఘటన స్థలానికి రామాపురం పోలీసులు చేరుకొని గాయపడిన వ్యక్తిని 108 వాహనంలో కడప రిమ్స్‌కు తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.